క్లుప్తంగా

సన్మానం



సన్మానిస్తున్న యువజన సంఘం సభ్యులు

రాయికల్: పట్టణానికి చెందిన కొంగరి దీక్షిత రెడ్డి, కన్నవేని రిషిత్‌రెడ్డి ఇటీవల మెడిసిన్ సీట్లు సాధించగా గురువారం సంఘ మిత్ర యువ జన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో అధ్యక్షుడు పాలడుగు రంజిత్‌రెడ్డి, కౌన్సిలర్ శ్రీధర్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, దివాకర్‌రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, గంగారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నియామకం



దేవయ్య

మల్లాపూర్ : తెలంగాణ మాజీ సర్పంచ్‌ల సంక్షేమ సంఘం మండల ప్రధాన కార్యదర్శిగా భూపెల్లి దేవయ్య(గుండంపల్లి)ను నియమించినట్లు ఆ సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు బొడ్డు దేవయ్య తెలిపారు. ఈ మేరకు గురువారం దేవయ్యకు నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ సర్పంచ్‌ల సంక్షేమానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషిచేయాలన్నారు.

స్నేహితుల ఔదార్యం



గొల్లపల్లి: స్నేహితుడి కుటుంబానికి తమవంతు ఆర్థికసాయం అందించి తోటి మిత్రులు ఔదార్యం చాటుకున్నారు. మండంలోని దమ్మన్నపేటకు చెందిన మొలుమూరి లింగమూర్తి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. మృతుడికి భార్య లావణ్య, 18 నెలల పాప ఉంది. లింగమూర్తితో కలిసి చదివిన పదో తరగతి (2006–07) బ్యాచ్‌కు చెందిన స్నేహితులు మృతుడికి కుమార్తె పేరిట సుకన్య సమృద్ధి యోజన పథకంకింద అకౌంట్‌తీసి రూ. 1,16,500 జమచేసి అందుకు సంబంధించిన పత్రాన్ని బాధిత కుటుంబానికి అందజేశా రు. ఈ సందర్భంగా వారికి కృతజ్ఞతలు తెలిపారు.

ఓటుహక్కు వినియోగించుకోవాలి



ర్యాలీ తీస్తున్న విద్యార్థులు

ఇబ్రహీంపట్నం: ప్రతిఒక్కరూ ఓటుహక్కును వినియోగించుకోవాలని కోరుతూ మండలంలోని వర్షకొండలో జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు గురువారం ర్యాలీ నిర్వహించారు. 18 ఏళ్లు నిండిన యువతీ, యువకులు ఓటరుగా నమోదు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రాధానోపాధ్యాయుడు గడ్డం శ్రీనివాస్ రెడ్డి, నాయకులు తుక్కారం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అవగాహన



పోస్టర్ ఆవిష్కరిస్తున్న విద్యార్థులు

కోరుట్ల: ఇండియన్ స్వచ్ఛత లీగ్ 2 లో భాగంగా పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో గురువారం క్లీన్ రైడర్స్ కార్యక్రమంపై మున్సిపల్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. దేశ వ్యాప్తంగా ఈనెల 17న క్లీన్ రైడర్స్ కార్యక్రమం నిర్వహిస్తున్నారని, విజయవంతం చేయాలన్నారు. అనంతరం పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు భూపతి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ గజానంద్, ఇంజినీర్ మహేశ్, సోమిరెడ్డి శివ, తదితరులు పాల్గొన్నారు.

గల్ఫ్ కార్మికుల సమస్యలపై పట్టింపు లేదు



మల్లారెడ్డి

రాయికల్: జగిత్యాల అసెంబ్లీ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థిగా ప్రవాస, గల్ఫ్ కార్మికులకు కేటాయించాలని పేర్కొంటూ పార్టీ సీనియర్ నాయకుడు ప్రవాసి, గల్ఫ్ కార్మికుడు సురతాని మల్లారెడ్డి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డికి, ఎంపీ అరవింద్, ప్రచార కమిటీ అధ్యక్షుడు ఈటెల రాజేందర్‌కు లేఖ రాశాడు. 35 సంవత్సరాలుగా బీజేపీలో పనిచేస్తున్నానన్నారు. గల్ఫ్ కార్మికుల సమస్యలపై ప్రభుత్వానికి పట్టింపు లేదని, కాంగ్రెస్ కూడా చేసింది శూన్యమన్నారు. తనకు పోటీ చేసే అవకాశం కల్పిస్తే విజయం సాధిస్తానని తెలిపారు.

జగ్గనివాగు పనులకు మోక్షం

- మరమ్మతుకు రూ.2.46 కోట్లు మంజూరు
- దుర్వాసన నుంచి స్థానికులకు విముక్తి
- హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు



మల్యాలలోని జగ్గని వాగు

మల్యాల: మండలకేంద్రంలో జగ్గని వాగు మరమ్మతు పనులకు ఎట్టకేలకు మోక్షం లభించింది. స్థానికులకు మురుగునీటి దుర్వాసన నుంచి విముక్తి కలుగనుంది. మరమ్మతు పనులకు నిధులు మంజూరుకాగా జగ్గని ఒర్రె పూర్వపు సాగునీటి వాగు రూపం సంతరించుకోనుంది. మండలకేంద్రంలోని మత్తడి చెరువు ద్వారా అలుగు పారిన నీరు జగ్గని ఒర్రె ద్వారా సూరప్ప చెరువులోకి చేరేది. మత్తడి చెరువులో గతంలో నీరు లేకపోవడంతో మండలకేంద్రంలోని కొత్తపేటలోని మురుగు కాలువల నీటిని జగ్గని ఒర్రెకు మళ్లించారు. దీంతో పందుల సంచారం, దోమలతో స్థానికులు ఏటా డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధుల బారినపడి, ఇబ్బందులు పడ్డారు. దీంతో ఒర్రె మరమ్మతు పనులు చేపట్టాలంటూ స్థానికులు అధికారులకు విన్నవించినా పట్టించుకోలేదు. నేను జగ్గని ఒర్రెను అంటూ మురుగు నీటి కాలువగా మారిన స్థితిని వివరించే ఫ్లెక్సీని ఏర్పాటు చేశారు. ఎట్టకేలకు జగ్గని ఒర్రె మరమ్మతుకు నిధులు మంజూరుకావడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నాడు.

రూ.2.46 కోట్లు మంజూరు..

మండలకేంద్రంలోని జగ్గని వాగు మరమ్మతులకు రూ.2.46 కోట్లు మంజూరయ్యాయి. ఇరువైపులా కూలిన ప్రహరీతోపాటు పేరుకుపోయిన మట్టి, చెత్తను తొలగించేందుకు, మత్తడి చెరువు పనులు పూర్తిచేసేందుకు రూ.4.17 కోట్లు మంజూరు చేయాలని ప్రతిపాదనలు పంపగా, రూ.2,46 కోట్లు మంజూరయ్యాయి. మండలకేంద్రంలోని పెద్దగుట్టల నుంచి వచ్చే వరదనీరు పోచమ్మ వాడను ముంచెత్తుతుండడంతో నీటిని సూరప్ప చెరువులోకి నేరుగా మళ్లించేందుకు ప్రత్యేకంగా కాలువ నిర్మించాలని నీటి పారుదల శాఖ అధికారులు ప్రతిపాదనలు చేశారు. రెండేళ్లగా మత్తడి చెరువు అలుగు పారిన నీటితోపాటు పెద్ద గుట్టల నుంచి వచ్చే వరద ఉధృతి తగ్గేందుకు వారసంత సమీపంలోని కల్వర్టు వద్ద రెండేళ్లుగా రోడ్డుకు గండి పెట్టాల్సి వస్తోంది. వారసంత సమీపంలో వరదనీటి ఉధృతి తగ్గించేందుకు కల్వర్టు నిర్మించాల్సిన అవసరం ఉంది.

వారసంతతో ఉపాధి

నాలుగేళ్లుగా జగ్గని ఒర్రె మరమ్మతులకు నోచుకోక మురుగు దుర్వాసనతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. జగ్గని ఒర్రెకు ఇరువైపులా మరమ్మతు చేపట్టనున్నారు. జగ్గని వాగుపై పైకప్పు వేస్తే సుమారు కిలో మీటరున్నర మేర ఉపాధి లభిస్తుంది. కొత్తపేట, మతమాంజనేయస్వామి కాలనీ, అంబేద్కర్ కాలనీవాసులకు వారసంత ఏర్పాటు చేస్తే పలువురికి ఉపాధి లభించడంతోపాటు ప్రజలకు సౌకర్యంగా ఉంటుంది.

మరమ్మతు చేపట్టాలి



మండలకేంద్రంలో ఉన్న జగ్గని వాగు ద్వారా వస్తున్న దుర్వాసనతో ఇబ్బంది పడ్డాం. మరమ్మతు పనులకు నిధులు మంజూరు కావడం ఆనందంగా ఉంది. మరమ్మతు పనులు త్వరగా చేపట్టాలి. సమస్యను పరిష్కరించాలి.

– సంగ సత్యనారాయణ, మల్యాల

మరిన్ని నిధులు తెస్తాం



ఇప్పటికే రూ.6కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టాం. ఎమ్మెల్యే రవిశంకర్, రాష్ట్ర ప్రణాళిక బోర్డు ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్ సహకారంతో రూ.2.46కోట్ల నిధులు విడుదలయ్యాయి. మరిన్ని నిధుల మంజూరు చేయించేందుకు కృషిచేస్తా.

– మిట్టపల్లి సుదర్శన్, సర్పంచ్

క్రీడలతో మానసికోల్లాసం



వెల్గటూర్ : కబడ్డీ ఆడుతున్న విద్యార్థులు

జగిత్యాలరూరల్: క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుందని ఎంఈవో గాయత్రి అన్నారు. గురువారం మండలంలోని లక్ష్మీపూర్ జెడ్పీ పాఠశాలలో ఎస్జీఎఫ్ అండర్ 14,17 బాలుర విభాగంలో కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ క్రీడాపోటీలు ఆమె ప్రారంభించారు. విద్యార్థులకు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలన్నారు. కండ్లపల్లి మోడల్‌స్కూల్‌కు చెందిన 15మంది విద్యార్థులు పలు క్రీడా పోటీల్లో ప్రతిభ కనబర్చి జిల్లాస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్, పీఈటీలు తదితరులు పాల్గొన్నారు.

సారంగాపూర్: సారంగాపూర్, బీర్‌పూర్ మండలాల్లో గురువారం మండలస్థాయి క్రీడలు నిర్వహించారు. బీర్‌పూర్‌లో వర్షం కారణంగా పలు క్రీడలు వాయిదా వేశారు. కోనాపూర్ ఉన్నత పాఠశాలలో బాలురకు కబడ్డీ, ఖోఖో వాలీబాల్, త్రోబాల్ తోపాటు పలు క్రీడలు నిర్వహించారు. ఎంఈవో వాసం భీమయ్య, హెచ్‌ఎం శంకర్, పీడీ రాధిక, అరుణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

గొల్లపల్లి: ఎస్జీఎఫ్ మండలస్థాయి క్రీడా పోటీల్లో ప్రతిభ కనబర్చిన మల్లన్నపేట విద్యార్థులు సుమారు 50 మంది జిల్లాస్థాయి పోటీలకు ఎంపికయ్యారని పాఠశాల పీఈటీ బాపురెడ్డి తెలిపారు. ఎంపికైన విద్యార్థులను ఎంఈవో జమునాదేవి, ఇన్‌చార్జి హెచ్‌ఎం. రమణారావు, పీఈటీ బాపురెడ్డి, తదితరులు అభినందించారు.

వెల్గటూర్ : వెల్గటూర్ జెడ్పీ హైస్కూల్‌లో జరిగిన అండర్–17 బాలబాలికల కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, అథ్లెటిక్స్ పోటీల్లో వెల్గటూర్, ఎండపల్లి, చెగ్యాం, గుల్లకోట, కుమ్మరిపల్లి మోడల్ స్కూల్, స్తంభంపల్లి గురుకుల పాఠశాలల నుంచి విద్యార్థులు పాల్గొన్నారు. ఎంఈవో బత్తుల భూమయ్య, ఆర్గనైజింగ్ కార్యదర్శి బూట్ల రాజమల్లయ్య, ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయుడు సతీశ్, పీడీలు మహేశ్, అశోక్, సబ్బు జగన్, గంగాధర్, శేఖర్, లక్ష్మన్, ఉపాధ్యాయులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

మల్యాల: మండలంలోని తాటిపల్లి బాలికల గురుకుల కళాశాలలో నిర్వహించిన పలు క్రీడాపోటీలను ప్రిన్సిపాల్ పత్తెం శ్రీనివాస్ ప్రారంభించారు. పోటీల్లో ఎంపికైన విద్యార్థులు ఈ నెల 21న జిల్లా కేంద్రంలో నిర్వహించే పోటీల్లో పాల్గొంటారని ఎంఈవో శ్రీనివాస్ తెలిపారు. ఎంఈఏ శ్రీనివాస్, పీడీ విశ్వప్రసాద్, పీఈటీ ఝాన్సీ, విద్యాసాగర్, బీరయ్య, బాబాలక్ష్మీ, సాగర్, రమేశ్ పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నం : క్రీడల్లో గెలుపోటములు సహజమని సర్పంచ్ నేమూరి లత అన్నారు. గురువారం మండలకేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో మండలస్థాయి క్రీడాపోటీల ఎంపికను ప్రారంభించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ రాంరెడ్డి, పాఠశాల ప్రాధానోపాధ్యాయుడు గణేశ్, పీడీ కృష్ణప్రసాద్, విద్యాకమిటీ చైర్మన్ గడ్డం మహేశ్, వార్డు సభ్యుడు జగన్, పీఈటీలు రాజ్‌కుమార్, ప్రవీణ్, లావణ్య, సరిత, విద్యార్థులు పాల్గొన్నారు.

పెంచిన వేతనాలు వెంటనే చెల్లించాలి



ధర్నా చేస్తున్న మధ్యాహ్న భోజన నిర్వాహకులు

ఇబ్రహీంపట్నం : మధ్యాహ్న భోజన ఏజెన్సీ నిర్వాహకులకు పెంచిన వేతనాలు, పెండింగ్‌లో ఉన్న బిల్లులు వెంటనే చెల్లించాలని కోరుతూ గురువారం మండలకేంద్రంలోని ఎంఈవో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఇక్కడ మధ్యాహ్న భోజన నిర్వాహకుల సంఘం మండల అధ్యక్షురాలు గంగవ్వ, ఉపాధ్యక్షురాలు ప్రమీల, కార్యదర్శి భూదేవి, లక్ష్మీ, పోశవ్వ, నేమూరి గంగు, సత్తమ్మ, తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

కథలాపూర్: మండలంలోని తాండ్ర్యాల గ్రామానికి చెందిన బత్తుల లక్ష్మి ఇల్లు వర్షానికి కూలడంతో బాధిత కుటుంబానికి వేములవాడ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు గురువారం రూ. 10 వేలు ఆర్థికసాయంగా అందజేశారు. అనంతరం సీఎమ్మార్ఎఫ్‌కు రూ. లక్ష అందించిన రుద్ర రచన అనే సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌ను ఆయన శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో సర్పంచ్ గడీల గంగప్రసాద్, వైస్ ఎంపీపీ కిరణ్‌రావు, పాలెపు రాజేశ్, ఎండీ హైమద్, పానుగంటి రాజు, గంగారావు తదితరులు పాల్గొన్నారు.

ఆత్మస్థైర్యాన్ని పెంపొందించుకోవాలి



అవగాహన కల్పిస్తున్న వైద్యసిబ్బంది

పెగడపల్లి: విద్యార్థులు ఆత్మస్థైర్యాన్ని పెంపొందించుకోవాలని వైద్యాధికారులు నరేశ్, రమ సూచించారు. మండలంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో గురువారం ఆత్మహత్యల నివారణ, పొగాకు, గుట్కా వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గుట్కాలతో కాన్సర్ సోకే అవకాముందని, విద్యార్థులు దూరంగా ఉండాలన్నారు. క్షణికావేశంలో ఆత్మహత్యలు చేసుకోవద్దని సూచించారు. హెచ్‌ఎం లచ్చయ్య, హెల్త్ సూపర్‌వైజర్లు శ్రీనివాస్, జయశీల, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలి



నిరసన తెలుపుతున్న మహిపాల్

ధర్మపురి : ధర్మపురిని రెవెన్యూ డివిజన్‌గా ఎందుకు ఏర్పాటు చేయడం లేదని యువ నాయకుడు దూడ మహిపాల్ అన్నారు. పుణ్యక్షేత్రంగా ఉన్న ధర్మపురిని రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలని కోరుతూ గురువారం దూడ మహిపాల్ ఆధ్వర్యంలో స్థానిక గాంధీ విగ్రహం వద్ద ప్లకార్డులతో నిరసన తెలిపారు. రాజన్న సిరిసిల్ల జిల్లా భద్రాచలం భద్రాది కొత్తగూడెం, యాదాద్రి భువనగిరిని జిల్లాలుగా ఏర్పాటు చేశారని, ఇటీవల కాటారం రెవెన్యూ డివిజన్‌గా మారిందని, కానీ ధర్మపురిని మాత్రం ఎందుకు ఎందుకు రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయడం లేదన్నారు. మంత్రి కొప్పుల ఈశ్వర్ తక్షణం స్పందించి ధర్మపురిని రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

సంక్షిప్త వార్తలు

నెంబర్‌ప్లేట్ లేని వాహనాలు నడిపితే కేసులే

కథలాపూర్: నెంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడిపితే కేసులు నమోదు చేస్తామని ఎస్సై కిరణ్‌కుమార్ గురువారం తెలిపారు. వాహనదారులు ధ్రువీకరణ పత్రాలు వెంట ఉంచుకోవాలన్నారు.

కెమెరా అప్పగింత

కథలాపూర్: మండలకేంద్రానికి చెందిన తూర్పాటి రాజేశ్ పోగొట్టుకున్న ఫొటో కెమెరాను ఫొటోగ్రాఫర్ యూనియన్ సభ్యులు గురువారం అందించారు. రాజేశ్‌కు చెందిన కెమెరా 15 రోజుల క్రితం పోయింది. బుధవారం ఫొటోగ్రాఫర్ యూనియన్ సభ్యులకు దొరకగా రాజేశ్‌కు అందజేశారు.

విద్యుదాఘాతంతో మేక మృతి

మల్లాపూర్ : మండల కేంద్రంలోని శివారులో గురువారం విద్యుదాఘాతంతో మేక మృతిచెందింది. నాంపల్లి అరుణ్‌కుమార్‌కు చెందిన మేకను రోజు మాదిరిగానే మేత తీసుకెళ్లగా ప్రమాదవశాత్తు విద్యుదాఘాతానికి గురై మృతిచెందింది.

ఉచిత వైద్య శిబిరం

మేడిపెల్లి : భీమారం మండలంలోని ఒడ్యాడ్‌లో గురువారం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. వేములవాడ బీఆర్ఎస్ అభ్యర్థి చల్మెడ లక్ష్మీ నరసింహరావు పాల్గొన్నారు. రాగోజీపేట, ఒడ్యాడ్ గ్రామాలకు చెందిన పలువురికి వైద్యపరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు.

ఘనంగా హిందీ దివస్

కోరుట్ల రూరల్ : పట్టణంతో పాటు మండలంలోని ప్రభుత్వ ప్రైవేటు ఉన్నత పాఠశాలల్లో గురువారం హిందీ దివస్‌ను ఘనంగా నిర్వహించారు. పైడిమడుగు పాఠశాలలో వ్యాసరచన, ఉపన్యాస, చిత్రలేఖన పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. పట్టణంలోని సరస్వతి శిశుమందిర్, సాయి జీనియస్, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో హిందీ దివస్ నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

రాయికల్: మండలకేంద్రంలో గురువారం కృష్ణవేణి పాఠశాలలో ఘనంగా హిందీదీదీ దివస్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. డైరెక్టర్ తిరుపతిరావు, ప్రిన్సిపాల్ వేణుగోపాల్‌రావు పాల్గొన్నారు.

చేప పిల్లల పంపిణీ



రాయికల్: చేప పిల్లల పంపిణీతో మత్స్యకారులు ఉపాధి పొందుతున్నారని ఎంపీపీ లొద్య సంధ్యారాణి అన్నారు. గురువారం పట్టణంలో 48 చెరువులకు మంజూరైన 7లక్షల 86వేల చేప పిల్లలను ఎంపీపీ లొద్య సంధ్యారాణి పంపిణీ చేశారు. ఎంపీడీవో గంగుల సంతోష్‌కుమార్, జిల్లా మత్స్యశాఖ అధికారి దామోదర్, తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలకు అండగా ఉంటాం

- మంత్రి కొప్పుల ఈశ్వర్



చెక్కు అందజేస్తున్న మంత్రి ఈశ్వర్

వెల్గటూర్: కార్యకర్తలకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని మంత్రి కొప్పుల ఈశ్వర్ పేర్కొన్నారు. ఎండపల్లి మండలం చెర్లపల్లి గ్రామానికి చెందిన పొన్నం గంగాధర్‌గౌడ్ రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా పార్టీ సభ్యత్వం ద్వారా మంజూరైన రూ.2 లక్షల ప్రమాదబీమా చెక్కును గురువారం చెర్లపల్లిలో మృతుడి భార్య జమునకు మంత్రి కొప్పుల ఈశ్వర్ అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కార్యకర్తలు మరణిస్తే వారి కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పిస్తున్నట్లు తెలిపారు. పార్టీ కోసం పనిచేసే ప్రతీ కార్యకర్తకు అండగా ఉంటామని తెలిపారు. ఎండపల్లి మండల అధ్యక్షుడు జగన్, నాయకులు పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్ హామీలు నెరవేర్చాలి



సారంగపూర్: ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీజేపీ నాయకులు



మెట్‌పల్లి: నిరసన తెలుపుతున్న బీజేపీ నాయకులు

మల్లాపూర్ : సీఎం కేసీఆర్ నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని బీజేపీ మండల అధ్యక్షుడు ముద్దం సత్యనారాయణగౌడ్ అన్నారు. మండలకేంద్రంలోని అంబేద్కర్‌కూడలి వద్ద బీజేపీ మండలశాఖ ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కిషన్‌రెడ్డి అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. బీజేవైఎం మండల అధ్యక్షుడు పందిరి నాగరాజు, నాయకులు ఎర్ర రాజు, దేవయ్య, స్వామి, శ్రీనివాస్, వెంకటేశ్, లక్ష్మారెడ్డి, సాయి, నరేందర్, కొండశేఖర్, నర్సయ్య, దశ గౌడ్, జలపతి, తదితరులు పాల్గొన్నారు.

సారంగాపూర్: కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అక్రమ అరెస్టును నిరసిస్తూ మండలంలోని పెంబట్లలో బీజేపీ నాయకులు ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. పార్టీ మండలశాఖ అధ్యక్షుడు ఎండబెట్ల వరుణ్‌కుమార్, బీజేపీ జిల్లా నాయకులు బద్దెల గంగరాజం, శేఖర్, మండల నాయకులు సందీప్, కంచర్ల నరేశ్, దీటి వెంకటేశ్, తదితరులు పాల్గొన్నారు.

రాయికల్: బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి అరెస్టుకు నిరసనగా పట్టణంలో బీజేపీ నాయకుల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. పట్టణాధ్యక్షుడు కల్లెడ ధర్మపురి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ హామీలు అమలు చేయాలన్నారు. బీజేపీ జిల్లా మహిళాధ్యక్షురాలు సురతాని భాగ్యలక్ష్మీ, ఎంపీటీసీ మహేశ్, పట్టణ ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్, ఉపాధ్యక్షుడు శంకర్, భూమేశ్, తదితరులు పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం

పెగడపల్లి: కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిని అరెస్టును నిరసిస్తూ మండలకేంద్రంలో సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను నాయకులు దహనం చేశారు. అక్రమ అరెస్టులకు భయపడేది లేదన్నారు. బీజేపీ మండల అధ్యక్షుడు కొమురెల్లి, మహిళా మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు అనసూర్య, నాయకులు మోహన్‌రెడ్డి, రాజేశ్వర్‌రెడ్డి, గట్టయ్య, బాబు, రాజేశ్వర్‌రావు, అంజన్న, లతీశ్, అనిల్, హరీశ్, రాజేశం పాల్గొన్నారు.

కోరుట్లలో..

కోరుట్ల : కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఇందిరా పార్కు వద్ద చేస్తున్న దీక్షను భ గ్నం చేసి, బీజేపీ కార్యాలయానికి తరలించడాన్ని ఖండిస్తూ పట్టణంలో ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు.

మెట్‌పల్లిలో..

మెట్‌పల్లి: బీఆర్ఎస్ ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ పట్టణంలోని పాత బస్టాండ్ వద్ద జాతీయ రహదారిపై బీజేపీ నాయకులు ఆందోళన చేశారు. మాజీ జెడ్పీటీసీ ఆకుల లింగారెడ్డి, చెట్లపల్లి సుఖేందర్, ప్రభాకర్, గుంటుక సదాశివ్, బొడ్ల రమేశ్, దొనికెల నవీన్ తదితరులున్నారు.

బుగ్గారంలో..

బుగ్గారం : బీజేపీ మండలశాఖ అధ్యక్షుడు మెడవేణి శ్రీధర్ ఆధ్వర్యంలో మండలకేంద్రంలో నాయకులు నిరసన తెలిపారు. ధర్మపురిలో బీజేపీ ఆధ్వర్యంలో ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. బీజేపీ మండల, పట్టణశాఖ అధ్యక్షులు సంగెపు గంగారాం, బెజ్జారపు లవన్‌కుమార్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. నాయకులు తదితరులున్నారు.

అధికారంలోకి వస్తే రుణమాఫీ



పార్టీలోకి ఆహ్వానిస్తున్న మేడిపల్లి సత్యం

మల్యాల: తొమ్మిదేళ్లుగా ప్రజావ్యతిరేక పాలన సాగిస్తున్న సీఎం కేసీఆర్ పాలనకు చరమగీతం పాడాలని, కాంగ్రెస్‌కు పట్టం కట్టాలని చొప్పదండి నియోజకవర్గ పార్టీ ఇన్‌చార్జి మేడిపల్లి సత్యం అన్నారు. మండలంలోని పోతారంలో గడప గడపకూ కాంగ్రెస్ కార్యక్రమం నిర్వహించారు. 50 మంది యువకులు కాంగ్రెస్‌లో చేరగా వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే రూ.2 లక్షల రుణమాఫీ, రూ.500కే సిలిండర్ అందజేస్తామన్నారు. వెల్మ లక్ష్మారెడ్డి, దారం ఆదిరెడ్డి, బత్తిని శ్రీనివాస్ గౌడ్, మాజీ సర్పంచ్ గంగయ్య, మాజీ ఎంపీటీసీ గంగాధర్, అరుణ్, వీరమల్లు గౌడ్, గంగాధర్, శనిగరపు తిరుపతి, ముత్యం శంకర్, సతీశ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కొండగట్టు(చొప్పదండి): అవినీతికీ కేరాఫ్ అడ్రస్‌గా ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ మారారని ఇకాంగ్రెస్ పార్టీ చొప్పదండి ఇన్‌చార్జి మేడిపెల్లి సత్యం అన్నారు. కొడిమ్యాల మండలం సూరంపేటలోని వివిధ పార్టీలకు చెందిన 50 మంది కార్యకర్తలు పార్టీలో చేరారు. కార్యక్రమంలో నాయకులు చిలువేరి నారాయణ జితేందర్‌రెడ్డి, చంద్రమోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలి



మల్యాల : మాట్లాడుతున్న మేడిపల్లి సత్యం



రాయికల్‌లో సమ్మె చేస్తున్న అంగన్‌వాడీలు



కోరుట్ల : ర్యాలీ తీస్తున్న అంగన్‌వాడీలు



ధర్మపురి : ఐసీడీఎస్ కార్యాలయం ముట్టడి..

మల్యాల/ రాయికల్/కోరుట్ల/ధర్మపురి: అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ జగిత్యాల, కోరుట్ల, ధర్మపురి నియోజకవర్గాల్లో అంగన్‌వాడీలు చేపట్టిన సమ్మె నాలుగో రోజుకు చేరింది. ఆయా మండల కేంద్రాల్లో సమ్మె చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వం అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించడంలో విఫలమైందన్నారు. అంగన్‌వాడీ టీచర్లను పర్మినెంట్ చేయడంతోపాటు కనీసం రూ.26వేల వేతనం చెల్లించాలని, పెన్షన్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. తమ డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని కోరారు. నిరసనలో పలు పార్టీల నాయకులు, అంగన్‌వాడీలు, తదితరులు పాల్గొన్నారు.